

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్
- ప్రతీ విద్యార్థిని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 21 ఫిబ్రవరి 2025 | ■ 10 పేజీలు





సీఎం ఆదేశాలతో అక్రమ ఇసుక రవాణాకు చెక్ పడేనా? అనే శీర్షిక బుధవారం 'ప్రభాత సమాచారం' దినపత్రికలో ప్రచురితమైన కథనం

# ఇసుక అక్రమ రవాణాపై.. నిఘా



■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

- 'ప్రభాత సమాచారం' ఎఫెక్ట్ ■ కదిలించిన కథనం ■ ఇసుకాసురులపై అధికారుల ఉక్కుపాదం ■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇసుక వాహనాల సీజ్..
- ఇసుక అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ■ రంగంలోకి దిగిన అధికారులు ■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాడులు ■ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల స్వాధీనం

ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తోంది. 'ఇసుక తోడేళ్లు'.. సీఎం ఆదేశాలతో అ క్రమ ఇసుక రవాణాకు చెక్ పడేనా? అనే శీర్షిక బుధ వారం 'ప్రభాత సమాచారం' దినపత్రికలో ప్రచురితమైన కథనం ఇసుకాసురుల గుండెల్లో రైళ్లు పరిగెడిస్తున్నాయి.. 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికార యంత్రాంగంతో పాటు మైనింగ్ శాఖ అధికారులు అప్రమత్తయ్యారు. ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలంటే పటిష్ట నిఘా అవసరమంటూ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించిన విషయం తెలిసిందే.. దీంతో గురువారం మైనింగ్, రెవన్యూ, పోలీసు శాఖ అధికారులు ఇసుక రీచ్‌లతో పాటు అక్రమంగా తరలిస్తున్న ఇసుకను భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుక తర లించే వారితో కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదే శించిన తరుణంలో.. ఎట్టి పరిస్థితిల్లోనూ ఇసుకాసురు లను వదిలి పెట్టేదే లేదంటూ హెచ్చరించారు. ఆయన హెచ్చరికలతో అధికారులంతా అప్రమత్తమయ్యారు.

7లో



### అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల కీలక పాత్ర అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా పేర్కొన్నారు. గురువారం టీఎన్జీవో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన డైరీని అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో పాటు కలెక్టర్ ఆవిష్కరించారు.



### భారీ అగ్ని ప్రమాదం

- తొమ్మిది గుడిసెలు అగ్నికి ఆహుతి
- బాధితులకు అండగా ఉంటాం
- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్




# బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే

- కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలి ■ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి..
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి ■ కులగణనతో 'స్థానిక' ఎన్నికలు వాయిదా పడ్డాయి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ■ రాత్రి వేళలో అటవీ చెక్‌పోస్టుల వద్ద ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోం

ఉమ్మడి కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన పట్టభద్రుల సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని గత 11 సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుల, మతాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తుందని విమర్శించారు. ఇంకా 5 రోజులు మాత్రమే సమయం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతీ పట్టభ్రదుని వద్దకు వెళ్ళి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు పాటుపడాలన్నారు. బీసీ రిజర్వేషన్ వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదపడున్నాయని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థిని గెలిపించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.



### కొనుగోల్ల ప్రక్రియ కొనసాగుతుంది

- జిల్లాలో పత్తి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు..
- సాంకేతిక సమస్యలతో కొనుగోల్లు నిలిపివేశాం..
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



### సీసీ కెమెరాల వ్యాపారం ముసుగులో గంజాయి దందా

- మంచిర్యాల జిల్లాలో గంజాయి ముఠా గుట్టు రట్టు
- 22మందిపై కేసు నమోదు ■ 11 మంది అరెస్టు..
- పరారీలో మరో 11 మంది ముఠా సభ్యులు
- రూ.11.75లక్షల 23.5కిలో గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన రామగుండం సీపీ శ్రీనివాస్

# అభివృద్ధి పనులను వేగిరం చేయాలి

■ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి
■ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజాపాలన, ఇతర రికార్డులను తనిఖీ చేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చున్నం బట్టివాడలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్య మెరుగుపరిచే ఆలోచనతో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కొరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించడం జరుగుతుందనని తెలిపారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజాపాలన సేవా కేంద్రాలు, కార్యాలయ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అటవీశాఖ అధికారులు తిట్టారని

# ఆత్మహత్యాయత్నం

■ అటవీ అధికారులు దుర్భాషలాడడంతోనే మనోవేదనతో గుర్రై పురుగుల మందు తాగడని కుటుంబ సభ్యుల ఆందోళన
■ జన్నారం అటవీ శాఖ కార్యాలయం ఆవరణలో తుకారంను పడుకోబెట్టి గిరిజనులు ఆందోళన
■ చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలింపు

**జన్నారం, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని దేవునిగూడా గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డం గూడాకు చెందిన రాథోడ్ తుకారాం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. రెండు రోజులు క్రితం అటవీ అధికారులు వారి గుడి సెలను తొలగించారు. గురువారం అటవీ అధికారులు మరోసారి అక్కడికి వెళ్లి స్థలం ఖాళీ చేయాలని ఈ ప్రదేశంలో సీసీ కెమెరాలు బిగిస్తామని అనడంతో, అధికారులకు వారికి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ స్థలంలో దాదాపు 30 సంవత్సరాల నుంచి ఇక్కడే ఉంటున్నామని, ఎంతోమంది అటవీ అధికారులు వచ్చి బదిలీపై వెళ్లారు. కానీ మా ఇళ్లను ఎవరు తీసివేయలేదని వారికి విన్నవించారు. రెండు మూడు రోజులు సమయం ఇవ్వండి, పై అధికారులతో మాట్లాడి స్థలంపై హక్కు పత్రాలను మీకు సమర్పిస్తామని అన్నా కూడా అటవీ అధికారుల వినకుండా నానా దుర్భాషలాడారని స్థానికులు ఆరోపించారు. ఒకవేళ అధికారులు స్పందించకుంటే స్థలం పూర్తిగా ఖాళీ చేసి వెళ్తామన్న అధికారులు వినలేదన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడారన్నారు. దీంతో మనస్తాపం చెంది అతడు పురుగు మందు తాగినట్లు వెల్లడించారు. అనంతరం హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రాథోడ్ తుకారం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. విషయంపై జన్నారం ఇన్‌చార్జ్ ఎఫ్ఆర్ఓ సుష్మారావును వివరణ కోరగా, మేము ఎవరితో దురుసుగా మాట్లాడలేదని దురుసుగా ప్రవర్తించలేదని, కేవలం అటవీ భూములలో సీసీ కెమెరాలు బిగిస్తామని అంటే వారు గొడవకు దిగారన్నారు.

# అక్కాపూర్ ఎల్లమ్మ జాతరకు వేళాయే

## ఐదు రోజుల పాటు వేడుకలు



**నిర్మల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

గౌడ కులస్తు ఆరాధ్య దైవం అక్కాపూర్ శ్రీ రేణుక మాత ఎల్లమ్మ ఆలయం జాతరకు నిర్మల్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో అక్కాపూర్ శ్రీ రేణుక మాత ఎల్లమ్మ ప్రథమ వార్షికోత్సవం (పుట్టఎల్లమ్మ) సందర్భంగా సిద్దోగం నిర్వహించేందుకు నిర్మల్ గౌడ కులస్తులు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. తొలి రోజు నిర్మల్ గౌడ కులస్తులు ప్రతి ఇంట పందిరి వేసుకునే కార్యక్ర మాన్ని ప్రారంభిస్తారు. శనివారం ఉదయం ఏడు గంటల నుంచి ఉత్సవ విగ్రహం తీసుకొని లందకి తీసుకెళ్లి, ఆరు గ్రామాలలో జోగు పట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆదివారం పోచమ్మ బోనాలు ఉంటాయి. సోమవారం గంగ బోనం, కాటమయ్య బోనం కార్యక్రమాలు అక్కాపూర్ ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్నారు. చివరి రోజు మంగళవారం శ్రీ రేణుక మాత కళ్యాణం, ఎల్లమ్మ బోనాలు, పుట్ట ఎల్లమ్మ బోనాల అనంతరం గావు పట్టుట కార్యక్రమంతో బో నాల జాతర ముగియనుంది. ఈ మేరకు నిర్మల్ గీత పారిశ్రా మిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు పెద్ద మొత్తంలో హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

# సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య దారుణం

## తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్



**ముథోల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

ప్రముఖ సామాజికవేత్త రాజలింగమూర్తి హత్య తెలంగాణలో సంచలనంగా మారింది. కొందరు దుండగులు కత్తులతో దాడిచేసి అత్యంత విచక్షణారహితంగా బుధవారం రాత్రి చంపారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో అవినీతి జరిగిందని గత కొంతకాలంగా రాజలింగమూర్తి న్యాయ పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన హత్యకు గురికావడం కలకలం రేపుతోంది. రాజలింగమూర్తి హత్యపై విచారణ జరిపి నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్ అన్నారు. ఒక వ్యక్తిని ప్రాణం తీయడమంటే అంతకంటే దుర్మార్గం ఇంకోటి లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ భూముల మీద, ప్రైవేట్ కంపెనీల మీద న్యాయస్థానాలలో లింగమూర్తి కేసులు వేయడం జరిగిందని, అలాగే ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి మీద కేసులు వేయటం అందులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ లాంటి వారు ఉన్నారన్నారు. హతుడి భార్య చేస్తున్న ఆరోపణలపైలోతైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.

మహిళా సాధికారతపై

# ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు వారోత్సవాలు



**నిర్మల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా సాధికారతపై ఫిబ్రవరి 24 నుండి 28 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక, పొదుపు నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం, గృహ రుణాలు, ఉద్యోగినులకు, స్వయం ఉపాధి పొందాలనే మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు, ట్రాన్స్ ఉమెన్, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 25న జిల్లా కేంద్రంలో 2కే రన్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో మహిళా సంఘాలతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొంటారని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

గ్యాస్ ఏజెన్సీలు ప్రభుత్వ

# నిబంధలు పాటించాలి



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ లబ్ధి దారుని యొక్క నెట్ వర్క్ లేని గ్రామాలలో క్యాంపు పెట్టి చేయుట గురించి. జిల్లాలోని ఎల్.పి.జి డీలర్లకు, లబ్ధిదారులకు తెలియజేయల్సి వివరాలు, సీఎం పైలెట్ ప్రాజెక్ట్‌లో పబ్లిక్ హియరింగ్ జరిగే సమయంలో మీ యొక్క ఏజేన్సీకి సంభందించిన వారు అందరూ తప్పకుండ హాజరు కావాలి. గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ చేయు సమయంలో చేసుకొమ్మని డెలివరీ బాయ్ లబ్దిదారునికి తెలియచేయాలన్నారు. గ్యాస్ రాయితీరాని వారు సంబంధిత గ్యాస్ ఏజెన్సీలో దరఖాస్తు చేసుకొమ్మని లబ్దిదారునికి తెలియచేయాలని, నెట్ వర్క్ రాని గ్రామాలలో లబ్దిదారుల కోసం నెట్ వర్క్ వచ్చే గ్రామంలో క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. సంబందిత గ్యాస్ ఏజెన్సీలు నిబందనలు పాటించాలన్నారు.



# ప్రజావాణిపై అవగాహన కల్పించాలి

## తాగునీటి, విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి - గూగుల్ మీట్‌లో కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లా పాలనాధికారి రాజర్షి షా గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో తాగునీరు, రైతుభరోసా, రేషన్ కార్డులు, పైలెట్ ప్రజావాణి, ఎల్ఆర్ఎస్, పవర్ స్విచ్ వేషన్, ఇందిరమ్మ ఇళ్లు , సర్వే ఆఫ్ లెఫ్ట్ ఓవర్ హౌస్ హోల్డర్ 8 అంశాల పై సమీక్షించారు. ప్రజా పాలనలో గానీ, గ్రామ సభల లో గాని రేషన్ కార్డు కోరకు దరఖాస్తు చేసుకున్నట్లైతే వారు మరలా మీసేవ యందు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసము లేదని, ఒక వేల ప్రజాపాలన లో గానీ, గ్రామ సభల లో గాని రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయని యెడల కొత్త రేషన్ కార్డ్, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుట కోరకు మీసేవ యందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు సమ్మర్ యాక్షన్ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎక్కడెక్కడ మరమత్తులు అవసరం ఉన్నాయో గుర్తించాలన్నారు. ఏ హ్యాబిటెశన్ లో నీటిని ట్యాంకర్ల తో సరఫరా చేస్తున్నారో ఆ వివరాలు కూడా నివేదిక రూపం లో ఇవ్వాలన్నారు. అలాగే త్రాగునీటి సమస్యల పై ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు, ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి 21వ తేది వరకు మున్సిపల్, గ్రామ పంచాయితీ లలో ట్యాంకర్ల లో క్లీనింగ్, ఫ్లషింగ్, బ్లీచింగ్ పౌడర్ క్లోరినేషన్ వేయాలని సూచించారు. ప్రతీ హ్యాబిటెశన్ లో పకడ్బందీగా నిర్వహించాలి, లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. క్రిటికల్ హ్యాబిటేశన్ వివరాలు నివేదిక రూపంలో ఈ నెల 24వ తేదీలోగా సమర్పించాలని, శాశ్వత పరిష్కారానికి సంబందించిన వివరాలు సమర్పించాలని అన్నారు. అలాగే యూరియా సమస్య ఎక్కడైనా ఉందా అని అడిగి తెలుసుకొని , యూరియా ఎంత ఉంది ఇండెంట్ జీరో కాక ముందే అడ్వాన్స్ గా జాగ్రత్తలు పాటించాలని, ఎక్కడ కూడా యూరియా సమస్యలు తలెత్తితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అన్ని ఎంపిడిఓ కార్యాలయంలో ఫెసిలిటీస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజూ దరఖాస్తులను స్వీకరించాలని, అర్జిదారులు కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు సమర్పించే సమయంలో సిబ్బంది అర్జిదారులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. అలాగే పైలెట్ ప్రజావాణి ప్రజల్లో ఇంకా అవగాహన కలిగేందుకు స్వయం సహాయక సంఘాల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. రానున్న 5 నెలల వరకు పైలెట్ ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, గ్రీవెన్స్ రెడ్రెసల్ ఆఫీసర్లు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అర్జీదారుల నుండి తీసుకున్న దరఖాస్తులను పబ్లిక్ హియరింగ్ కంటే ముందే అర్జిదారునితో సమస్య పై ఆరా తీయాలని, అలాగే యాక్షన్ టెక్ రిపోర్ట్ ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలనీ, వచ్చే పబ్లిక్ హియరింగ్ వారం లో 4 మండలాల్లో ఏర్పాటు చేయాలని, లాజిస్టిక్ ఆరెంజ్ మెంట్స్, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను నియమించాలని, విజయవంతంగా కొనసాగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి మోడల్ హౌస్ ఇళ్లు 17 గ్రామాల్లో ప్రారంభించారా, ఎప్పటి వరకు నిర్మాణ పనుల పురోగతిని అని ఇంజనీరింగ్ వింగ్ ను అడిగి తెలుసుకొని, మోడల్ ఇళ్లు, మొదటి పేస్ లో ఎంపికైన ఇందిరమ్మ ఇళ్లు మార్చ్ 10 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల లబ్దిదారులతో సంబంధిత అధికారులు సమావేశాలు నిర్వహించాలని, ఇంకా ప్రారంభం కానీ చోట వెంటనే ప్రారంభించాలని పేర్కొన్నారు. గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, వినోద్ కుమార్, జడ్పీ సీఈవో జితేందర్ పాల్గొన్నారు.

---

## దాజీనగర్ పాఠశాలను సందర్శించిన ఆర్డీవో



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు గురువారం డివిజనల్ రెవెన్యు అధికారి వినోద్ కుమార్ మావల మండలం దాజీనగర్ పర్యటించారు. ఎంపీపీ పాఠశాలను తాత్కాలిక షెడ్ నుండి ఇతర భవనానికి మార్చారు. శాశ్వత భవనం కొరకు, వసతులు తదితర అంశాలపై పూర్తి నివేదికను, ప్రతిపాదనలను సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఉపాధి అవకాశాలపై చర్చ

**బాసర, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

బాసర ఆర్జీయూకేటీలో మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "భారతదేశంలో వ్యవస్థాపకత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు" అనే అంశంపై చర్చా వేదిక నిర్వహించారు. ప్రొఫెసర్ మురళీ దర్శన్ ద్వారా ఆలోచింపజేసే సెషన్ను చేపట్టారు. వీసీ ప్రొఫెసర్. గోవర్ధన్ ఈ సెషన్ గురించి వ్యవస్థాపక వెంచర్లు, ఉపాధి మార్గాలను అన్వేషించడానికి మనదేశంలో వ్యవస్థాపకత అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు వివరించారు.

---

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

## పొన్కల్ కేజీబీవీని తనిఖీ చేసిన కలెక్టర్



**జన్నారం, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

పొనకల్ గ్రామంలోని బాలుర హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ విద్యాలయాన్ని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ బాలుర పాఠశాలను సందర్శించారు. 10,8వ తరగతి విద్యార్థులను ఆంగ్లము, గణితంపై విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి నుంచి నేరుగా జన్నారం గ్రామంలోని పీహెచ్‌సీని సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి కిష్టాపూర్ గ్రామ సమీపంలోని కేజీబీవీ విద్యాలయానికి చేరుకుని విద్యార్థులు ఎలా చదువుతున్నారని, వారికి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్, డాక్టర్ ఉమశ్రీ, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీవాణి ఉన్నారు.

---

### సరైన అనుమతులు లేకపోవడంతో

## కరీంనగర్ డెయిరీ మూసివేత

**కరీంనగర్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

వేములవాడ మండలం అగ్రహారంలోని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ డెయిరీ ప్లాంట్ కు సరైన అనుమతులు లేకపోవడంతో, ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా తాత్కాలికంగా మూసివేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల శాఖ నుండి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి అనుమతులు, రెవెన్యూ శాఖ నుండి ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి అనుమతులు, మున్సిపల్ శాఖ అనుమతులు లేనందున తాత్కాలికంగా కరీంనగర్ డెయిరీని తాత్కాలికంగా మూసి వేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తుగా నోటీసులు జారీ చేసినా, వాటిని తీసుకోవడానికి నిరాకరించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలోని పాడి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా విజయ డెయిరీ ఆధ్వర్యంలో అధిక ధరకు పాలను సేకరించడం జరుగుతుందని వివరించారు. పాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8341031867, 9121160538, 93 98684240 సెల్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.



---



## బాలల సంరక్షణ తమ బాధ్యత

### జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్

**వాంకిడి, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

బాలల సంరక్షణ బాధ్యత తమదేనని జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్గ మహేష్ అన్నారు. గురువా రం కొమురం భీం జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న 1098కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పరీక్షలంటే భయం వీడి విద్యార్థులు ఓ ఉన్నత లక్ష్యంతో పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రశేఖర్, చైల్డ్ హెల్ప్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్, కేస్ వర్కర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

---

### రేషన్ డీలర్లు ప్రజా పంపిణీని

# పారదర్శకంగా నిర్వహించాలి

## రేషన్ డీలర్ల సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






**నిర్మల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

ప్రజా పంపిణీని పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ డీలర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పంపిణిపై పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శకంగా ప్రజా పంపిణి ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. లబ్దిదారులకు రేషన్ బియ్యం, నాణ్యమైన సరుకులు అందించాలని, రేషన్ షాప్ డీలర్లు సరుకులను సక్రమంగా లబ్ధిదారులకు అందించడంలో పారదర్శకత పాటించాలన్నారు. జిల్లా నుండి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని గుర్తించడం జరిగిందని, బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతినెలా ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన సమయంలోగా పంపిణి ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. రేషన్ షాపులలో సరుకు నిల్వ, వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్దంగా పనిచేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ సూచించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం గోపాల్, అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి





**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కేజీబీవీ లక్ష్మణచందా పాఠశాలలో జిల్లా విద్యాశాఖ సహకారంతో ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి బాలశక్తి నూతన ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి, జిల్లాలోని 57 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం ద్వారా ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్యం, నైపుణ్యాల పెంపు, క్షేత్ర పర్యటనలు వంటి అంశాలపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలశక్తి కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేయడానికి, అదనంగా ధర్మసేవ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారధ్యంలో ధ్యానం, యోగ, నైతిక విలువలతో కూడిన విద్య, ఆటలు, మార్షల్ ఆర్ట్స్ వంటివి జోడిస్తూ, విద్యార్థులను అన్ని అంశాల్లో పరిపుష్టం చేయడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రతీ విద్యార్థిని ఉద్యోగం సాధించాకనే, తమ పెళ్లి గురించి ఆలోచించాలని, ఆలోచిస్తామని విద్యార్థినులు అందరిచేత ప్రతిజ్ఞ తీసుకున్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు బోధించారు. లెక్కలను చేయించి జవాబులు రాబట్టారు. అంతకుముందు కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర ఫౌండేషన్ ప్రతినిధి నిశాంత్ రెడ్డి, తహసీల్దార్ జానకి, ఎంపిడిఓ రాధా, విద్యాశాఖ అధికారులు పద్మ, యన్ ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి సవిత, ప్రత్యేక అధికారినులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం కెరమెరి మండలంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పోకెన్ ఇంగ్లీష్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్యంతో పాటు నూతన డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. స్పోకెన్ ఇంగ్లీష్ ప్రోగ్రాం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

## రైల్వే లోకో పైలెట్స్ 36 గంటల నిరాహార దీక్ష



ఆదిలాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్‌లోని రైల్వే స్టేషన్ ఆవరణలో గురువారం ఆల్ ఇండియా రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్, ఆల్ ఇండియా గార్డ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో లోకో పైలెట్స్ 36 గంటల నిరాహార దీక్ష చేశారు. రైల్వే శాఖ తమకు పెంచిన డీఏకు అనుగుణంగా కిలోమీటర్ అలవెన్స్ పెంచాలని లోకో పైలెట్స్, గార్డ్స్ డిమాండ్ చేశారు. గతంలో ఆందోళనలు చేపట్టినప్పటికీ తమకు న్యాయబద్ధంగా రావలసిన అలవెన్సులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని సంఘం సభ్యులు ఆరోపించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన

ముథోల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం ఎంపీడీవో శివకుమార్,హౌసింగ్ డీఈఈ దయానంద్‌లు ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విధివిధానాల గురించి వారికి తెలియజేశారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు బిస్మెట్ లెవల్, డోర్ లెవల్,స్లాప్, ప్లాస్టింగ్ చేసిన తర్వాత నాలుగు విడతలుగా డబ్బులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. వెంకటాపూర్ గ్రామంలో62 మంది ఇందిరమ్మ లబ్ధిదారులున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమ్య శ్రీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## భారీ అగ్నిప్రమాదం : 9 గుడిసెలు దగ్ధం



ఖానాపూర్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని అంకెన రాయదారి గ్రామంలో గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించ దంతో తొమ్మిది గుడిసెలు మంటలు పూర్తిగా దగ్ధమ య్యాయి. విషయం తెలిసి వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి హుటా హుటిన ఫైర్ సిబ్బంది, ఖానాపూర్, లక్ష మనచందా, దిల్వార్పూర్ మండలాల నుంచి అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పారు. ఎవరికి ఎటువంటి ప్రాణహాని జరగలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఎలు దీపక్, సురేష్, తిరుపతి, భోజన్న, మురలి, పైలెట్లు నవీన్, అజార్, ఆఫీస్, నరేష్, రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండ ఉంటాం

నిర్మల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం పెంబి మండలం రాయదారిలో షార్ట్‌సర్క్యూట్తో ఆరు నివాస గృహాలకు అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాద బాధితులకు భోజనం, రాత్రి బస ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ ఘటన సంబంధించి పూర్తి వివరాలు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, బాధితులకు ఆర్థిక సహాయం, పునరావాసం, నూతన ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులు ఆందోళన చెందవద్దని, అందరం అండగా ఉంటామని కలెక్టర్ తెలిపారు.





## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
విద్యార్థులు పట్టుదలతో చదవాలని హైమన్ డార్ఫ్-బెట్టి ఎలిజబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్వ సంతోష్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో హైమన్ డార్ఫ్-బెట్టి ఎలిజబెత్ స్మారక గ్రంథాలయం ఆధ్వర్యంలో 23 మంది పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్, పెన్, పెన్సిల్, లను ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. అదే విధంగా ఈ సందర్భంగా హైమన్ డార్ఫ్ - బెట్టి ఎలిజబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపకులు దుర్వ సంతోష్ మాట్లాడుతూ. విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని, కష్టపడి చదవాలని పేర్కొన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.పేదరికాన్ని నిర్మూలించడానికి చదువు ఒక వజ్రయుధం లాంటిందని తెలిపారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, కిరణ్, ఆదిమూలం నరేష్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## అధ్యాపకుడికి డాక్టరేట్

ఆదిలాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు మొహమ్మద్ ముబారక్‌ను గురువారం సన్మానించారు. ఎలక్ట్రోల్ సిస్టమ్స్ అండ్ డెమొక్రటిక్ గవర్నెన్స్ ఎనలైజింగ్‌ది ఎఫెక్ట్స్ ఆఫ్ ప్రొఫె షనల్ రిప్రజెంటేషన్ ఆఫ్ పొలిటికల్ స్టెబిలిటీ అనే అం శంపై డా॥ మహేందర్ సింగ్ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు నీలం యూనివర్సిటీ, నుంచి డాక్టరేట్ అందుకున్నారు.




## ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు కమీషన్ చెల్లింపు

**అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



మంచిర్యాల, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)
2023-24 సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్, 1 శాతం మార్కెట్ ఫీ చెల్లించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్ అందించడం జరిగినది. డి.ఆర్.డి.ఎ.కు 1 కోటి 98 లక్షల 1 వేయి రూపాయలు, డి.సి.ఓ.కు 78 లక్షల 45 వేల రూపాయలు, డి.సి.ఎం.ఎస్.కు 2 కోట్ల 4 లక్షల 8 వేల రూపాయలు, మెప్మాకు 9 లక్షల 61 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మార్కెటింగ్ శాఖ వారికి 1 శాతం మార్కెట్ ఫీ 4 కోట్ల 74 లక్షల 29 వేల 282 రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. 2023-24 సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనలకు లోబడి రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

# జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం



## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల కీలక పాత్ర అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో టీఎన్జీవో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా డైరీని అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో పాటు కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు సమిష్టిగా పని చేస్తూ జిల్లాను ప్రగతి పథంలో ముందు ఉంచాలని పేర్కొన్నారు. టీఎన్జీవోస్ డైరీ ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా ఉందని కొనియాడారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సంద అశోక్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. జిల్లా అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్, రాష్ట్ర నాయకులు తిరుమల్ రెడ్డి, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, అరుణ్, వార్డెన్ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జాదవ్ నూర్ సింగ్, మున్సిపల్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఉద్యోగుల సంఘం జిల్లా గోవింద్, జిల్లా బాధ్యులు గోపి, సుజాత, రాధ, చంద్ర మోహన్, రాజేశ్వర్, చంద్ర శేఖర్, అనిల్, కలీం, సంతోష్, దిరేశ్, ఒం ప్రసాద్, సురేందర్ మహిళా ఉద్యోగులు ఆరతి, లక్ష్మి రజిత, ఆశ జ్యోతి వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# వరద కాలువలో లారీ బోల్తా

## తీవ్ర యాలతో బయటపడ్డ డ్రైవర్

**సారంగాపూర్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రాణాపూర్ గ్రామ సమీపంలోని ప్రాణిత చేవెళ్ల స్వర్ణ వరద కాల్వలో లారీ అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ 05/టిడి 1023 నెంబర్ గల లారీ సిమెంట్ బస్తాల లోడ్‌తో గురువారం అదిలాబాద్ నుండి నిర్మల్ వైపు వస్తుండగా.. డ్రైవర్ ఇప్తికర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల రానాపూర్ సమీపంలో గల ప్రాణహిత చేవెళ్ల స్వర్ణ వరద కాల్వలో బోల్తా పడిందని ఎస్సై తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ముధోల్‌లో ప్రారంభమైన

# హరినామ సప్తాహం



**ముథోల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన ముథోల్‌లోని పశుపతినాథ్ శివాలయం ఆలయంలో గురువారం ఉదయం అఖండ హరినామ సప్తహ కార్యక్రమం ప్రారంభమైంది. బాలాజీ గురూజీ రాందాస్ గురూజీ నేతృ త్వంలో ఈ సప్తాహం అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. ఉదయం వేళలో ఎక్కువ జామున కాకడరాతి కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో హాజరావుతారు. ఈ సప్తాహం ఏడూ రోజుల పాటు కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**దస్తురాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

దస్తురాబాద్ మండలంలోని బుట్టపుర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి టి. గంగాధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యా బోధన చేయాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం బ్రహ్మచారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఫోన్‌లు అప్పగించిన పోలీసులు

**సిరికొండ, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఏడుగురు వ్యక్తులు వివిధ సందర్భాలలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను గురువారం పోలీస్ స్టేషన్‌లో సిఐ భీమేష్ మరియు ఎస్సై శివరాం బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ భీమేష్ మాట్లాడుతూ రద్దీ ప్రదేశాలలో సెల్ ఫోన్లను జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. దొంగతనం లేదా ఎక్కడైనా పడిపోతే బాధపడవద్దని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే అందుబాటులో ఉన్న అత్యధిక టెక్నాలజీతో సెల్ ఫోన్లనుశోధించి ఫిర్యాదుదారుడికి అందజేస్తామన్నారు.

# విద్యావంతులారా ఆలోచించండి

**- కార్పొరేట్ శక్తులను ఓడించండి**
**- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**
**- నిర్మల్ సభకు భారీగా పట్ట భద్రుల హాజరు**



**నిర్మల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో ఇప్పుడు జరుగుతున్న శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఆదిలాబాద్ కరీంనగర్-మెదక్-నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక విద్యావేత్తకు ఒక విద్యా వ్యాపారికి నడుమ జరుగుతున్న యుద్ధం అని బీఎస్పీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసన్న హరికృష్ణ ఉద్వేగ భరితంగా ప్రసంగించారు. బాల్యం నుంచి ఎన్నో కష్టనష్టాలకోర్చి ఉన్నత రాజకీయాలను మార్చడంతో నిరుద్యోగులు పట్టబద్రులకు అండగా ఉండాలన్న ఆలోచనతో తన ఉద్యోగా నికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పా రు. నిరుద్యోగులు, యువత, విద్యార్థులు బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో తనకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికార పార్టీ అభ్యర్థి పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతున్నారని ఆరోపిం చారు. ఎన్ని ప్రలోభాలు పెట్టిన యువత విద్యార్థులు నిరుద్యోగులు ఎట్టి పరిస్థితుల్లో లొంగరని ఎన్నికలు నిరూపించబోతు న్నాయని పేర్కొన్నారు. ఒక విద్యావేత్తగా విద్యార్థులు, ఉద్యో గులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, యువకుల సమస్యలు తనకు బాగా తెలుసన్నారు. తనపై పోటీ చేస్తున్న అభ్యర్థులు నూటికి నూరు శాతం కార్పోరేట్ రంగం నుంచి వచ్చిన వారిని పేదల నుంచి ముక్కు పిండి ఫీజులు వసూలు చేసిన చరిత్ర అందరికీ తెలుసన్నారు. ఇలాంటి కార్పొరేట్ శక్తులను ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. శాసనమండలిలో సమస్యల పరిష్కారం కోసం ఒక గొంతుక ఉండాలన్న లక్ష్యం తో తాను పోటీలో ఉన్నానని అందరి సహకారంతో ఎన్నికల్లో కచ్చితంగా గెలిచి తీరుతామన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు

# అనువుగా స్థలం ఉండాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



**వాంకిడి, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు జిల్లాలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండలం ఇందాని గ్రామంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు కొరకు ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, వాంకిడి మండల తహశీల్దార్ రియాజ్ అలీలతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.

## తప్పుడు అఫిడవిట్ చూపించి

# కటకటాల్లోకి యువకుడు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫిడవిట్ చూపించి ఓ యువకుడు కటకటాలపాలైన ఘటన మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాసిపేట మండలం పెద్దనపల్లికి చెందిన కోవెల శ్రావణ్ తనపై ఎలాంటి కేసులు లేవనీ పోలీస్ వెరిఫికేషన్ కోసం కాసిపేట పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకున్నాడు. తప్పుడు ధృపత్రాలను చూపి సర్టిఫికెట్లు పొందాలన్న శ్రావణ్ మోసాన్ని పోలీసులు పసిగట్టారు. తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫిడవిట్ జతచేసి పోలీస్ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసు ఉన్నా డు. అనుమానం వచ్చిన పోలీస్ స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారులు దర్యాప్తు చేయడంతో నిందితుడిపై చెక్ బౌన్స్ కేసు ఉన్నట్లు గుర్తించారు. నిందితుడు పొందుపరిచిన ధృవీకరణ పత్రం ఫేక్ అని దర్యాప్తులో తేలింది. దీంతో శ్రావణ్ పై కేసు నమోదు చేయాలని కాసిపేట పోలీసులను సూచించారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టుకు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి





**మంచిర్యాల, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**

లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్. 2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో పట్టణ ప్రణాళిక అధికారులు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 28వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీలలో 39 వేల 512 దరఖాస్తులు రాగా 9 వేల 500 నిషేధిత భూములుగా గుర్తించడం జరిగిందని, ప్రాథమిక స్థాయిలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ పరిధిలో 7 వేల 444 దరఖాస్తులు ఉన్నాయని, 2వ స్థాయిలో పట్టణ ప్రణాళిక విభాగం పరిధిలో 3 వేల 790 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. 3 వేల 745 ఆమోదించబడగా 130 మంది లబ్దిదారులు రుసుము చెల్లించడం జరిగిందని, 3 వేల 615 మంది చెల్లించవలసి ఉందని తెలిపారు. మాసాంతంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు
# పకడ్బందీ చర్యలు చేపట్టాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయం, ఎన్టీఆర్ స్టేడియం పక్కనున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని టీచర్స్, గ్రాడ్యుయేషన్ పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ మెషీన్లు, ఇతర అవసరమైన సామగ్రి సమయానికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు తగిన సూచనలు అందించాలని, వారికి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, తాసిల్దారులు రాజు, సంతోష్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి
# ఆలయంలో చోరీ



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని గంగపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు. ఆలయంలోని స్వామి వారి హుండీని పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను దుండగులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం.ఎంతో దొంగిలించబడిన డబ్బులు ఎంత అనేది తెలిసిందే ఉంది. ప్రస్తుతం దీని పై రెబ్బెన పోలీసులు విచారణ చేపట్టారు.



# ఉరివేసుకుని వ్యక్తి మృతి

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
మండలంలోని హనుమంతుపల్లి గ్రామానికి చెందిన నస్పూరి గౌరయ్య అనే వ్యక్తి గురువారం ఉదయం ఐదు గంటలకు స్లాబ్ రాడ్డుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని ఎస్సై సతీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ముంబై లో కూలి పని చేసుకొని బ్రతికేవాడు. గత సం వత్సరం క్రితం ముంబై నుండి వచ్చి కూతురు పెళ్లి చేసి గ్రామంలో ఇల్లు కట్టుకున్నాడు. వాటికోసం సుమారు ఐదు లక్షల రూపాయల వరకు అప్పు చేసాడు. అవి తీర్చడం బారమై ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని మృతుని భార్య సత్తవ్వ ఫిర్యాదు చేయగా లక్షెట్టిపేట ఎస్సై రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# లోకోపైలట్‌ల 36 గంటల నిరసన దీక్ష




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
సౌత్ సెంట్రల్ రైల్వేలో పనిచేస్తున్న డ్రైవర్లు, గార్డులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఎదుట 36 గంటల నిరసన ధర్నా చేపట్టారు. ఆల్ఇండియా రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ జోనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ చంతన్ కుమార్ ధర్నా దీక్ష శిబిరాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే శాఖలో అన్ని విభాగాల్లో అమలు పరుస్తున్న రన్నింగ్ అలవెన్స్ 25 శాతాన్ని రన్నింగ్ స్టాఫ్ కు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇన్కమ్ టాక్స్ లో రన్నింగ్ స్టాఫ్‌కు 70 శాతం రన్నింగ్ అలవెన్స్ మినహాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బదిలీలను ఆలస్యం చేయకుండా వేగవంతం చేయాలని కోరారు. రన్నింగ్ స్టాఫ్ కు వారంతరపు సెలవు 36 గంటల నుంచి 46 గంటలకు పెంచాలని,రెండు నైట్ డ్యూటీలు మాత్రమే ఇవ్వాలని,మూడో డ్యూటీని ఇవ్వకూడదన్నారు. గూడ్స్ డ్రైవర్ల కు 8 గంటల పని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం బెల్లంపల్లి బ్రాంచ్ ప్రెసిడెంట్ ఏకే పటేల్, సెక్రటరీ అజయ్ కుమార్, నాయకులు ఏకే మౌర్య పాల్గొన్నారు.

# పోరాడే వ్యక్తులకు పట్టం కట్టండి

**ముథోల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పాలని, మేధావులు ప్రభుత్వంపై పోరాడే వ్యక్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భైంసా మండల బీజేపీ అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి అన్నారు. మండలం లోని మహాగాం, చింతల్ బోరి, గుండేగాం, కోతుల్గాం, గ్రామాల్లో ప్రచార పర్వాన్ని చేపట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి కొమురయ్య కు పట్టం కట్టాలన్నారు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆదేశాను సారం అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలంతా కలిసి ప్రచారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహాగాం తాజా మాజీ సర్పంచ్ అప్పాల రాకేష్, మాజీ సర్పంచ్ చిన్నన్న, కురుమ కృష్ణ, సోనారి యోగేష్, శంకర్, యోగేష్, భోజన్న, సాయినాథ్, తిరుపతి, దత్తాత్రి, అఖిల్ పటేల్, లక్ష్మి, గజ్జరాం తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్‌లో సారంగాపూర్
# మండల వాసి బలవన్మరణం
### మృతదేహం తెప్పించాలని కుటుంబీకుల వినతి
### ప్రవాసీమిత్ర సంఘం అధ్యక్షుడిని కలిసి వేడుకోలు

**నిర్మల్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లిన కార్మికుడు అక్కడే బలవన్మరణానికి పాల్పడ్డాడు. జిల్లాలోని సారంగాపూర్ మండలం బోరిగాం గ్రామానికి చెందిన షేక్ అన్సర్ (34) ఉపాధి నిమిత్తం ఆరేళ్ల క్రితం సౌదీ ఆ తర్వాత దుబాయ్ వెళ్లాడు. ప్రస్తుతం దుబాయ్ లోని పూజైరాదిబ్బ మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేసేవాడు. గతేడాది సెలవుపై స్వగ్రామానికి వచ్చి వెళ్లాడు. ఈనెల 16న దుబాయ్‌లో నివాసముంటున్న ప్రాంతంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అక్కడి కంపెనీ ఈ విషయాన్ని తాజాగా కుటుంబీకులకు సమాచారం అందించింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. బుధవారం మృతుడి కుటుంబ సభ్యుల తోపాటు కాంగ్రెస్ నాయకులు ఏనుగు ముత్యంరెడ్డి, కొర్వ నవీన్, సతీశ్ తదితరులు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రవా సీమిత్ర కార్మిక సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశ్ పరికిపండ్లను కలిశారు. మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించాలని విన్నవించారు. గల్ఫ్ కార్మిక సంఘానికి చెందిన అక్కడి ప్రతినిధులతో మాట్లాడి దుబాయ్ లోని ఇండియన్ ఎంబసీ కార్యాలయానికి ఈ-మెయిల్ ద్వారా అన్సర్ వివరాలను పంపించారు. మృతుడికి భార్య, ఒక కూతురు, కుమారుడుతోపాటు తల్లిదండ్రులు ఉన్నారు.

## పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు
# ప్రక్రియ కొనసాగుతుంది

**మంచిర్యాల, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఆధార్ వెరిఫికేషన్లో ఓ.టి.పి. ప్రక్రియలో సర్వర్ డౌన్ ఉన్న కారణంగా పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందని, ప్రస్తుతం సర్వర్ రిస్టోర్ ప్లానింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం వివరాల ప్రకారం రైతుల నుండి పత్తి కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి టోకెన్ పద్ధతిన పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరతో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. కౌలు రైతుల సంక్షేమంలో భాగంగా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

నిన్నమొన్నటి వరకు తోడుకున్నోడికి తోడుకున్నంత అన్న చందంగా సాగిన ఇసుక దందాపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరితో పాటు ఇతర వాగుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున తరలిపోతున్న ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఇసుక విషయంలో కఠినంగా వ్యవహరించాలంటూ జిల్లా కలెక్టర్లకు, ఎస్పీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకుగాను మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అలాగే అవసరమైన ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలకు కూడా ఇసుక తరలిపోకుండా చర్యలు చేపడుతున్నారు. అదే విధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఇసుక అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదంటూ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఇసుక రీచ్‌లపై నిఘా పెంచింది. అయితే ఇది మూడు నాళ్ల ముచ్చటలా కాకుండా ప్రభుత్వం సీరియస్‌గా అమలు చేస్తే భూగర్భ జలాలు పెరిగి సస్యశ్యామలంగా మారుతుందని పర్యావరణ ప్రేమికులు అభిప్రాయ పడుతున్నారు.




## సీఎం ఆదేశాలతో అక్రమ ఇసుక రవాణాకు చెక్ పడేనా..?

■ ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం సీరియస్ ■ సీఎం రేవంత్ దృష్టికి ఇసుక అక్రమ రవాణా వ్యవహారం.. ■ ఇసుక అవ్రక రవాణాపై సీఎం సీరియస్ ■ ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు ఆదేశం ■ అవసరమైతే తానే స్వయంగా తనిఖీలు చేస్తా ■ కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు ■ విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ నిఘా ■ వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్ ■ అక్రమార్కులకు సహకరించే అధికారులపై వేటు ■ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు ■ ప్రభుత్వం సీరియస్‌గా అమలు చేస్తే భూగర్భ జలాలు పెరిగి సస్యశ్యామలంగా మారుతుందని పర్యావరణ నిపుణుల అభిప్రాయం..

■ ఇసుక అక్రమ రవాణాపై పటిష్ట నిఘా
■ రంగంలోకి దిగిన మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు
■ 'ఇసుక తోడేళ్లు'.. సీఎం ఆదేశాలతో అక్రమ ఇసుక రవాణాకు చెక్ పడేనా? అనే శీర్షిక బుధవారం 'ప్రభాత సమాచారం' దినపత్రికలో ప్రచురితమైన కథనంతో కదిలిన యంత్రాంగం..
■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాడులు..
■ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల స్వాధీనం
■ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తే మరింత ఫలితం..

■ 'ప్రభాత సమాచారం' ఎఫెక్ట్ ■ కదిలించిన కథనం ■ ఇసుకాసురులపై ఉక్కుపాదం ■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇసుక వాహనాల సీజ్

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తోంది. 'ఇసుక తోడేళ్లు'.. సీఎం ఆదేశాలతో అక్రమ ఇసుక రవాణాకు చెక్ పడేనా? అనే శీర్షిక బుధవారం 'ప్రభాత సమాచారం' దినపత్రికలో ప్రచురితమైన కథనం ఇసుకాసురుల గుండెల్లో రైళ్లు పరిగెడిస్తున్నాయి.. ప్రభాత సమాచారంలో ప్రచురితమైన కథనంతో ఉమ్మడి జిల్లా అధికార యంత్రంగంతో పాటు మైనింగ్ శాఖ అధికారులు అప్రమత్తయ్యారు. ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలంటే పటిష్ట నిఘా అవసరమంటూ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించిన విషయం తెలిసిందే.. దీంతో గురువారం మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు ఇసుక రీచ్‌లతో పాటు అక్రమంగా తరలిస్తున్న ఇసుకను భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారితో కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించిన తరుణంలో.. ఎట్టి పరిస్థితిల్లోనూ ఇసుకాసురులను వదిలి పెట్టేదే లేదంటూ హెచ్చరించారు. ఆయన హెచ్చరికలతో అధికారులంతా అప్రమత్తమయ్యారు.



## మావలలో పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు



ఆదిలాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంపై పోలీసులు దృష్టి సారించారు. కొన్నాళ్లుగా క్వారీలను సందర్శించటంతోపాటు అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లు, ఇతర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటున్నారు. వాహనదారులపై కేసులు నమోదు చేస్తున్నారు. తదుపరి చర్యల కోసం భూగర్భ గనుల శాఖకు అప్పగిస్తున్నారు. పెన్‌గంగ నది నుంచి నిత్యం వందలాది ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. భీంపూర్, జైనథ్, బేల, తాంసి మండలాల్లో పెన్ గంగ నది తీరం వెంట దాదాపు 30 కిలోమీటర్ల పొడవునా ఇసుక తోడేస్తూ అక్రమ రవాణా చేస్తున్నారు. ఇసుకను పలు చోట్ల నిల్వ(డంపింగ్) చేసి విక్రయిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని గ్రామాల వారు గ్రామాభివృద్ధి పేరిట ఇసుక క్వారీలను వేలం వేస్తున్నారు. వేలంలో కొనుగోలు చేసిన వ్యక్తి ఒక్కో ట్రాక్టర్కు రూ. 300 నుంచి రూ. 500 వరకు వసూలు చేస్తూ క్వారీల్లో యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇదే విధానం కొనసాగితే ఆ సమీప గ్రామాల్లో భూగర్భ జలాలు గణనీయంగా అడుగంటే ప్రమాదముంది. నిరంతరం ఇసుక వాహనాలు నడపడంతో రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రహదారులు సైతం దెబ్బతింటున్నాయి. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను పోలీసులు గతేడాది పట్టుకొని 13 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది నెలన్నర వ్యవధిలోనే 12 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించడంతో పోలీసులు ఈ విషయమై ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. తనిఖీలు ముమ్మరం చేస్తూ దందాకు అడ్డుకట్ట వేయటానికి చర్యలు తీసుకుంటున్నారు.

## బెల్లంపల్లిలో రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసు సీజ్ చేశారు. తాళ్ళ గురుజాల ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు పెరకపల్లి గ్రామ శివారులో రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుపడ్డాయి. గుండ్ల సోమవారం గ్రామానికి చెందిన దుగుట కుమార్, తైదల విశ్వనాథ్ నెన్నెల మండలం గుండ్ల సోమవారం గ్రామ శివారులోని వాగులు ఇసుకను దొంగతనంగా ట్రాక్టర్ల నింపుకొని పెరిక పల్లిలో డంపింగ్ చేస్తున్నారు. డంపింగ్ కోసం తరలిస్తున్న క్రమంలో అందిన సమాచారం మేరకు రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేసింట్లు ఎస్సై వివరించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లు సీజ్

జైనథ్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)

అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 టాక్టర్లను జైనథ్ పోలీసులు సీజ్ చేశారు. గురువారం భోరజ్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ పురుషోత్తం తెలిపారు. అనంతరం చర్యల కోసం ఆ ట్రాక్టర్లను మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక తరలించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



## అక్రమంగా మట్టిని తరలిస్తున్న జేసీబీ, ఐదు ట్రాక్టర్లు సీజ్



తాండూర్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)

మండలంలోని రేచిని గ్రామ శివారులో గల చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి. ఐదు ట్రాక్టర్లను గురువారం సీజ్ చేసినట్లు గిర్దావర్ ఏజా జోద్దీన్ తెలిపారు. తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఆదేశాల మేరకు చెరువుకు వెళ్లి పరిశీలించగా, అనుమతి లేకుండా చెరువులో అక్రమంగా మట్టిని తవ్వుతున్న జెసిబి, మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని తాండూర్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతి లేకుండా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పిక్సెల్.. ఫుల్ సేఫ్టీ

## స్మార్ట్ ఫోన్‌లో పర్సనల్ సేఫ్టీ అప్‌డేట్స్

**బెటర్ స్లీప్ కోసం ఫీచర్స్ • రియల్‌టైమ్ లొకేషన్ షేరింగ్**



**ఆండ్రాయిడ్ ఫ్లాట్‌ఫాంతో రన్ అయ్యే గూగుల్ కంపెనీకి చెందిన స్మార్ట్ ఫోన్ పిక్సెల్.. దీనికి సంబంధించి అనేక ఫీచర్లు లేటెస్టుగా అందుబాటులోకి వచ్చాయి. మెరుగైన కెమెరా పనితీరు, అధునాతన ఫీచర్లతో అద్భుతంగా ఉందంటున్నారు యూజర్స్.. అదేవిధంగా అమెజాన్ ప్రొడక్ట్ అలెక్సా గురించి అందరికీ తెలిసిందే. అయితే దీనికి సంబంధించి కూడా కొన్ని కొత్త విషయాలను తెలుసుకుందాం.. వీటితోపాటు స్మార్ట్ ఫోన్ వాడేవారికి ఇంటర్నల్ స్టోరేజ్‌తో పాటు.. ఒకరికొకరు ఇంపార్టెంట్ ఫైల్స్ షేర్ చేసుకునే యాప్స్ ఏమున్నాయి.. వాటిని ఎట్లా వాడాలన్న విషయాలు టెక్ లవర్స్ కోసం..**

## స్మార్ట్ సొల్యూషన్స్ టెక్ నాలెడ్జ్

### లేటెస్ట్ అప్‌డేట్స్..

గూగుల్ కంపెనీకి చెందిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ 'పిక్సెల్'. ఈ ఫోన్లలో కొత్త ఫీచర్ యాడ్ చేసింది గూగుల్. ఈ ఫోన్స్‌కు లేటెస్ట్‌గా వచ్చిన సాఫ్ట్ వేర్ అప్‌డేట్‌లో కొన్ని సేఫ్టీ ఫీచర్స్‌ను యాడ్ చేసింది. పర్సనల్ సేఫ్టీతోపాటు, బెటర్ స్లీప్ కోసం ఉపయోగపడే ఫీచర్స్ ముఖ్యమైనవి. 'పర్సనల్ సేఫ్టీ యాప్' అన్ని పిక్సెల్ ఫోన్లలో అందుబాటులో ఉంటుంది. ఇది ఒంటరిగా బయటికి వెళ్లిన వాళ్ల సేఫ్టీ గురించి తయారు చేసిన ఫీచర్. వాకింగ్, ట్రెక్కింగ్, రన్నింగ్ వంటి అవసరాల కోసం బయటకు వెళ్లినప్పుడు యాప్‌లో ఒక షెడ్యూల్ టైమ్ సెట్ చేసుకోవాలి. ఎప్పుడు తిరిగొచ్చేది ముందుగానే ఫిక్స్ చేసుకోవాలి. ఒకవేళ ఆ టైమ్‌లోపు తిరిగి వెళ్లకపోతే, సేవ్ చేసిపెట్టుకున్న ఎమర్జెన్సీ కాంటాక్ట్స్‌కు నోటిఫికేషన్ వెళ్తుంది. అలాగే రియల్‌టైమ్ లొకేషన్ కూడా షేర్ అవుతుంది. దీంతో వెంటనే వాళ్లు మీకు కాల్ చేసి, కాంటాక్ట్ చేస్తారు. ఒకవేళ ఏదైనా ఇబ్బంది ఎదురైతే, గూగుల్ మ్యాప్స్ లొకేషన్ ఆధారంగా మీరెక్కడున్నారో తెలుసుకోవడం ఈజీ అవుతుంది. ఈ ఫీచర్ పనిచేయాలంటే యూజర్స్ బయటకు వెళ్లేటప్పుడు యాప్‌లో షెడ్యూల్ ఎనేబుల్ చేసుకోవాలి. ఎక్కడికి, ఎందుకు వెళ్తున్నారు అనే డిటేయిల్స్ ఎంటర్ చేయాలి. పదిహేను నిమిషాల నుంచి ఎనిమిది గంటల వరకు ఇందులో టైమ్ సెట్ చేసుకోవచ్చు. అలర్ట్ వెళ్లాల్సిన ఫోన్ నెంబర్లను కూడా యాడ్ చేయాలి.



### కొత్త ఫీచర్లతో అలెక్సా ఎకో..



'అమెజాన్' కంపెనీకి చెందిన 'అలెక్సా ఎకో స్మార్ట్ డివైజెస్'కు కొత్త ఫీచర్స్ వచ్చాయి. లేటెస్ట్ సాఫ్ట్ వేర్ అప్‌డేట్‌లో 'స్మార్ట్ స్పీకర్స్, స్మార్ట్ డిస్‌ప్లే'లలో ఈ ఫీచర్స్ ఉంటాయి. ద ఎకో డాట్, ద ఎకో ఇన్‌పుట్, ద ఎకో, ఎకో ప్లస్, ద ఎకో షో, ఎకో షో 5, ద ఎకో షో 8, ద ఎకో స్టూడియో.. వంటి డివైజ్‌లు దేశంలో అందుబాటులో ఉన్నాయి. వీటిలో ఇప్పటికే 'డ్రాప్ ఇన్' అనే ఫీచర్ ఉంది. దీనిలోనే కొత్త ఫీచర్ అప్ డేట్ వచ్చింది. దీని ప్రకారం.. ఇంట్లో ఎక్కువ 'ఎకో డివైజెస్' వాడుతుంటే వాటిని గ్రూప్‌గా కనెక్ట్ చేయాలి. ఆ తర్వాత ఏ స్పీకర్ నుంచైనా మాట్లాడొచ్చు. 'అలెక్సా.. డ్రాప్ ఇన్ ఆల్ డివైజెస్' అంటే గ్రూపులోని అన్ని డివైజెస్‌పై వినిపిస్తుంది. ఆ తర్వాత ఏం చెప్పాలనుకున్నా.. అలెక్సా ద్వారా చెప్తే అందరికీ వినిపిస్తుంది. వీటికి రెస్పాండ్ అయ్యేందుకు కూడా అవే స్పీకర్స్ వాడొచ్చు. ఒక స్పీకర్ నుంచి అడిగే ప్రశ్నలకు, మరో స్పీకర్‌తో సమాధానం చెప్పొచ్చు. స్మార్ట్ ఫోన్‌లో అలెక్సా యాప్ ద్వారా ఈ ఫీచర్ ఎనేబుల్ చేసుకోవచ్చు. వీటితోపాటు మరికొన్ని ఫీచర్స్ కూడా లేటెస్ట్ సాఫ్ట్ వేర్‌లో ఉంటాయని కంపెనీ చెబుతోంది.





### క్లాక్ యాప్..

క్లాక్ యాప్‌లో ఉండే బెడ్‌టైమ్ ఫీచర్ ఎనేబుల్ చేసుకుంటే.. అది రాత్రివేళ నిద్రపోయే టైమ్‌ని గుర్తు చేస్తుంది. ఇందుకోసం మంచి మ్యూజిక్ ప్లే చేస్తుంది. ఉదయం నిద్రలేపేందుకు కూడా అలారమ్ లేదా మ్యూజిక్ సెట్ చేసుకోవచ్చు. ఒకవేళ నిద్రపోకుండా ఫోన్ వాడుతూ ఉంటే.. దానికి సంబందించి స్నాప్‌షాట్ తీసి అందిస్తుంది. ఈ ఫీచర్ పిక్సెల్-2, పిక్సెల్-3, పిక్సెల్-3ఎ, పిక్సెల్-4 ఫోన్లలో అందుబాటులో ఉంది. అడాప్టివ్ బ్యాటరీ అనే మరో ఫీచర్ కూడా కొత్తగా ఉంది. బ్యాటరీ చార్జింగ్ అయిపోతుంటే.. బ్యాక్ గ్రౌండ్‌లో రన్ అవుతున్న యాప్స్ పనిచేయకుండా అడాప్టివ్ బ్యాటరీ అడ్డుకుంటుంది. దీనివల్ల బ్యాటరీ మరింత ఎక్కువసేపు వస్తుంది. 'గూగుల్ అసిస్టెంట్'లో కూడా మరిన్ని ఫీచర్స్ యాడ్ అయ్యాయి. ప్రస్తుతం కొన్ని పిక్సెల్ ఫోన్లలోనే ఈ ఫీచర్స్ అందుబాటులో ఉన్నా.. మరికొద్ది రోజుల్లో అన్ని పిక్సెల్ ఫోన్లలోకి అందుబాటులోకి రానున్నట్టు గూగుల్ తెలిపింది.





### స్మాష్..

ఫైల్స్ షేర్ చేసుకునేందుకు ఉన్న మరో ఈజీ ఫ్లాట్ ఫామ్ 'స్మాష్'. ఫోటోలు, వీడియోలు, ఆడియోలతో పాటు ఏ రకమైన ఫైల్స్ అయినా షేర్ చేసుకోవచ్చు. ఫైల్ సైజ్‌కు ఎలాంటి లిమిట్ లేదు. ఏ సైజ్ ఫైల్స్ అయినా ఉచితంగా పంపొచ్చు. అయితే వాటికి 14 రోజుల వ్యాలిడిటీ మాత్రమే ఉంటుంది. అంతకంటే ఎక్కు వ రోజులు సేవ్ అయి ఉండాలంటే పెయిడ్ వెర్షన్ తీసుకోవాలి. రెసిపెంట్ ఫైల్ డౌన్‌లోడ్ చేసుకునే ముందు ప్రివ్యూ చూసి, డిసైడ్ అయ్యే ఆప్షన్ కూడా ఉంది. 'స్మాష్' సర్వీస్ వాడుకోవాలంటే సైన్-ఇన్ అయి, అకౌంట్ ఓపెన్ చేసుకుంటే చాలు. పాస్‌వర్డ్ ప్రొటెక్షన్ కూడా ఉంటుంది.

### డ్రాప్ బాక్స్..

ఫొటోలు, వీడియోలు, ఇతర ఫైల్స్ షేరింగ్‌తోపాటు.. స్టోరేజీ ఆప్షన్ కూడా ఉన్న డెస్క్ టాప్ యాప్ ఇది. 2 జీబీ వరకు ఫైల్స్ ఫ్రీగా షేర్ చేయొచ్చు. అంతకంటే ఎక్కువ డాటా ఉన్న ఫైల్స్ షేర్ చేయాలంటే పెయిడ్ ప్యాకేజీ తీసుకోవచ్చు. ఇది 3 టీబీ వరకు ఉంటుంది. అలాగే క్లౌడ్ స్టోరేజ్ ఆప్షన్ కూడా ఉంది. యూజర్స్ గ్రూపు క్రియేట్ చేసుకుని, అందులో ఈజీగా ఫైల్స్ షేర్ చేయొచ్చు.




## షేరింగ్ షేరింగ్!

**మన దగ్గర ఆన్‌లైన్‌లో ఫైల్స్ షేర్ చేసుకోవడానికి ఎక్కువగా వాడే యాప్స్‌లో 'వి ట్రాన్స్ ఫర్' ఒకటి. అయితే కొన్ని రోజుల నుంచి ఈ యాప్ సరిగా వర్క్ చేయడం లేదు. వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్న చాలా మందికి ఫైల్స్ షేర్ చేసుకునేందుకు కొత్త ఫ్లాట్ ఫామ్స్ చాలా అవసరం. అలాంటివాళ్లు ప్రత్యామ్నాయంగా ఉన్న ఫేరింగ్ యాప్స్ ను ట్రై చేయొచ్చు.**

### గూగుల్ డ్రైవ్..

ఎక్కువ మంది యూజర్స్ వాడే యాప్ ఇది. జీ మెయిల్‌తో పాటు, గూగుల్ అకౌంట్స్‌తో సింక్ అయి ఉంటుంది కాబట్టి, ఫైల్స్ షేర్ చేయడం చాలా ఈజీ. ఫైల్స్‌ని గూగుల్ డ్రైవ్‌లో సేవ్ చేసుకోవచ్చు. ప్రతి యూజర్‌కు 15 జీబీ వరకు ఫ్రీ స్టోరేజీ ఫెసిలిటీ ఉంటుంది. అంతకంటే ఎక్కువ స్పేస్ కావాలంటే పెయిడ్ ఆప్షన్ తీసుకోవాలి.





# ఆ సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా..

పింక్' చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని అన్నారు. " ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులందరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. 'పింక్' చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.



# ఆఫర్ల కోసం అలా చేయకండి

## మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్!

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ మీనాక్షి చౌదరి వరుస చిత్రాల్లో నటిస్తూ తన నటనతో అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. ఇక ఇటీవల లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తన ఖాతాలో వేసుకుని క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ఈ అమ్మడు తన అందం, అభినయంతో వరుస ప్రాజెక్ట్స్‌లో అవకాశాలు అందుకుంటోంది. ఈ క్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్ చేసింది. "ఇండస్ట్రీకి రావాలనుకునే యువతులను నేను ఇచ్చే సలహా ఇదే. గతంతో పోల్చితే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయి. మీరు కెరీర్‌లో ముందుకెళ్లాలనుకొనే సమయంలో ఆఫర్ల కోసం లొంగిపోకూడదు. మీ ఒరిజినాలిటీ మిస్ కాకుండా ఉండాలి. దయచేసి చాలా జాగ్రత్తగా ఉండండి. ఇండస్ట్రీలో ఎదుగాలనే ప్రయత్నంలో మీ వ్యక్తిత్వాన్ని కోల్పోకూడదు. మీరు ఎలా ఉంటారో అలాగే ఉండాలి. పరిస్థితులకనుగుణంగా మారితో మీ వ్యక్తిత్వం దెబ్బ తింటుంది. సినిమా పరిశ్రమలో సుదీర్ఘకాలం మనగడ సాధించాలంటే.. మీ పర్సనాలిటీని చంపుకోవద్దు. మనం ఒక విషయాన్ని బలంగా నమ్ముతాం. దానిని ఎప్పటికీ విడిచిపెట్టకూడదు. హీరోయిన్ల అనగాన రకరకాల అభిప్రాయాలు, అంచనాలు ఉంటాయి. వాటి కోసం అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. దక్షిణాది హీరోయిన్లంటే లావుగా ఉంటారనే అపోహాలు ఉంటాయి. అలాంటి అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఉండాలి. బాలీవుడ్‌లో ఒకప్పుడు కొన్ని పరిమితులు, ఆంక్షలు ఉంటాయి. కానీ ఇప్పుడు అలాంటివి లేవు" అని చెప్పుకొచ్చింది.



# అల్లుఅర్జున్‌కు మరో ఘనత

## ఏకంగా హాలీవుడ్ కవర్ పేజీలో బన్నీ ఫొటో

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున 'పుష్ప' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్'' పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. ప్రతి మనిషికి కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడిని. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను'' అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. ఈ ఇంటర్వ్యూలో బన్నీ ఇంకేం చెప్పుకొచ్చాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# ఆసక్తిరేపుతున్న ఓదెల-2

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 కోసం తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.



# పూర్తయిన వార్-2 షూటింగ్

## ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..



బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. ''వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆసంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. '' అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్ 2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.

# ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.



## కలిసికట్టుగా పనిచేసి
# ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

■ బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే ■ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి..
■ కాంగ్రెస్ ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి..
■ కుల గణన సమస్యలతో స్థానిక ఎన్నికలు వాయిదా పడ్డాయి ■ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**జన్నారం, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పైడిపల్లి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన, ఎమ్మెల్సీ సన్నాక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. 500 కే సిలిండర్ అందిస్తున్నామన్నారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాల మతాల మధ్యలో చిచ్చు పెట్టడమే తప్ప అభివృద్ధి చేయడం లేదన్నారు. కుల గణన చేస్తే అది తప్పుడు తడకలుగా ఉందని బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు అనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వమే కదా కుల గణన జనాభా గనన దేశమంతటా చేయొచ్చు కదా, అది చేతగాక చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని బిజెపి నాయకులు విమర్శించడం తగదన్నారు. కుల గణన పలు సమస్యలు ఏర్పడడంతో ఇప్పటికే జరిగి ఉండాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాయి అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పట్టభద్రులు నిరుద్యోగుల తరఫున పోరాటం చేయాలంటే, తమ హక్కులను సాధించుకోవాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇంకా 5 రోజులు మాత్రమే సమయం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి పట్టభ్రదుని వద్దకు వెళ్ళి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కొరకు పాటుపడాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదపడున్నాయని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థిని గెలిపించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. ముందుగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమా బొజ్జు పటేల్, కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి ఆత్రం సుగుణ మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు.

### నన్ను ఓడించేందుకు
## ఎన్నో జీవోలు తెచ్చారు

ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఏ పనులు చేయలేదని మంత్రి సీతక్క విమర్శించారు. ఎన్నికలు ఓట్ల సమయంలో మాత్రమే అనేక జీవోలు ఇచ్చారని.. తనను ఓడించేందుకు సైతం ములుగులో ఎన్నో జీవోలు తెచ్చారని చెప్పారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఎన్నో పనులు చేస్తుందని కొనియాడారు.. ప్రాణహిత ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలియజేశారు. అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు.

కార్యక్ర మంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫ అలీ ఖాన్ మాణిక్యం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సుభాష్ రెడ్డి, మోహన్ రెడ్డి మిక్కిలినేని రాజశేఖర్ ఇందయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్ బండారి స్వామి, మచ్చ శంకరయ్య మహమ్మద్ రియాజుద్దీన్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందులు పెడితే ఊరుకోం..

రాత్రి వేళలో ఫారెస్ట్ చెక్ పోస్టుల వద్ద అనవసరంగా ఫారెస్ట్ ఆఫీసర్లు ప్రజలను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో రాత్రి వేళలో చెక్ పోస్టుల వద్ద ఫారెస్ట్ ఆఫీసర్లు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కొందరు ఫారెస్ట్ ఆఫీసర్లు ఎవరి మెప్పు పొందటానికో ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తున్నారని ఇప్పటికైనా వారి తీరు మార్చుకోవాలని లేకుంటే వదిలి పెట్టమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి,జీ సీ సీ చైర్మన్ కొట్నాక్ తిరుపతి, గ్రంథాలయ చైర్మన్ రియాజ్, పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, పొన్కల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, సుభాష్ రెడ్డి, రాజశేఖర్, మోహన్ రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

## బ్యాంకర్లు వార్షిక
# రుణ లక్ష్యాలను సాధించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
బ్యాంకర్లు ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో నాబార్డ్ జనరల్ మేనేజర్ లతో కలిసి జిల్లా బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు జిల్లాలో వ్యవసాయ రంగానికి నిర్దేశించిన లక్ష్యంరూ. 2 వేల 289 కోట్లు కాగా ఇప్పటివరకు రూ.1 వేయి 268 కోట్లు అందించినట్లు, ప్రధానమంత్రి స్వనిధి, ప్రధానమంత్రి విశ్వకర్మ, ప్రధానమంత్రి ముద్ర, స్టాండ్ అప్ ఇండియా పథకాల కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో అర్హులైన లబ్ధిదారులకు రుణాలను అందించాలని తెలిపారు.

జిల్లాలోని 6 వేల 592 స్వయం సహాయక సంఘాలకు రూ.221 కోట్ల లక్ష్యం కాగా ఇప్పటి వరకు 2 వేల 870 సంఘాలకు రూ.160 కోట్ల రుణాలను అందించడం జరిగిందని మిగతా లక్ష్యాలను త్వరగా పూర్తి చేసేందుకు సెర్ప్ సిబ్బంది సమన్వయంతో బ్యాంకర్లు కలిసి పని చేసి 100 శాతం బ్యాంకు లింకేజీ సాధించాలని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్, ట్రై కార్ ద్వారా అందించవలసిన రుణాలను త్వరగా పూర్తి చేయాలని. పీఎంఈజీపీ పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, బ్యాంకర్లు చిన్న పరిశ్రమలు స్థాపించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ అర్హత గల వారికి రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు.



# మంచిర్యాలలో గంజాయి ముఠా గుట్టు రట్టు

■ పక్కా సమాచారంతో పట్టుబడిన నిందితులు ■ 22 మందిపై కేసు నమోదు ■ పరారీలో 11 మంది..
■ పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.11 లక్షలు ■ సీసీ కెమెరాల వ్యాపారం ముసుగులో గంజాయి దందా
■ వివరాలు వెల్లడించిన రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్





**మంచిర్యాల, ఫిబ్రవరి 20 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో గురువారం పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. రామగుండంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 11 లక్షలు ఉండగా ఈ ఘటనలో 22 మందిపై కేసు నమోదు చేశామని అన్నారు. కాగా ముఠా నాయకుడితో పాటు మరో 11 మంది నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. మంచిర్యాలలోని ఐబీ ఎక్స్ రోడ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాంప్లెక్స్ కింద సెల్లార్ లో సోమ ప్రవీణ్ అనే వ్యక్తి వైఇన్ఫో సొల్యూషన్స్ పేరుతో సీసీ కెమెరాల వ్యాపారం నడిపిస్తూ అందులో గంజాయి వ్యాపారం సాగుతోందని పోలీసులకు సమాచారం రావడంతో అక్కడ తనిఖీలు చేయగా, భారీగా గంజాయి పట్టుబడింది. రూ. 11.75 లక్షల విలువైన 23. 5 కిలోల గంజాయిని పట్టుకున్నారు. కాగా ఇరుగు రాళ్ల సతీష్ కుమార్, మహమ్మద్ సమీర్, భీమ అనుదీప్, మహమ్మద్ అబ్దుల్ ఉబేద్, అర్జున్ బాబురావు చౌహాన్, మహమ్మద్ అజీజ్, జాడి రాఘవేంద్ర స్వామి, గూడూరు రాము, అథాహుర్, సమీర్ లను అదుపులోకి తీసుకోగా సోమ ప్రవీణ్, తగరపు రాజు, తగరపు శృతి, తగరపు వినయ్, రామాలయం రాకేష్, శ్రీధర్, మున్ని, చింటూ, అల్మేకర్ శ్యామ్, క్వార్టర్ సాయి, అనే వ్యక్తులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరు ఆంధ్ర ప్రాంతంలోని సీలేరు నుంచి గంజాయి తీసుకువచ్చి అమ్మేవారు. గత నెల మొదటి వారంలో తల కొన్ని డబ్బులు వేసుకొని సీలేరు వెళ్లి అక్కడ కార్లు తీసుకు వస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు పోలీసులతో ఇబ్బందులు లేకుండా బైక్ లపై ఫాలో అయ్యారు. మళ్లీ ఫిబ్రవరి ఒకటో తేదీన కారులో నీ సీట్ల కింద కనబడకుండా దాచి మంచిర్యాలకు తీసుకోవచ్చారు. ఆ గంజాయిని సోము ప్రవీణ్ సీసీ కెమెరాల గోదాంలో దాచి ఉంచారు. అందులో నుండి కొంతమంది వ్యక్తులు 10 కిలోల కాంజాయిని తీసుకువెళ్తుండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు గోదాం పై దాడి చేసి తూకం వేయడానికి ఉపయోగించే ఎలక్ట్రానిక్ కాంటతో పాటు సెల్ ఫోన్లు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని, ముఠాపై ఎన్ డీపీఎస్ యాక్ట్ ప్రకారం మంచిర్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చాకచక్యంగా వ్యవహరించి ముఠాను పట్టుకున్న టాస్క్ ఫోర్స్సిబ్బందిని సిపి శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డి.సి.పి చేతన, డి.సి.పి అడ్మిన్ శ్రీ రాజు, ఏ.సి .పి లు రాఘవేంద్ర, ప్రకాష్ ,మల్లారెడ్డి సిఐలు ప్రమోద్ రావ్, రాజకుమార్, రమేష్ ఎస్.ఐ.లు లచ్చన్న, ఉపేందర్, కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.